నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

జపాన్ దేశ పర్యటనలో భాగంగా జపాన్‌లో భారత దేశ అంబాసిడర్ సిబి జార్జ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు.

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 109 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం 13, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

బిఆర్ఎస్ డైరెక్షన్‌లో
లగచర్ల ఫార్మా ఘటన

- దాడిలో బిఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు
- దాడికి పాల్పడేలా సురేశ్‌ను ప్రోత్సహించిన నరేందర్ రెడ్డి
- కెటిఆర్‌తో పలుమార్లు సంప్రదించిన నరేందర్ రెడ్డి
- దాడి ఘటనపై కూపీ లాగుతున్న పోలీసులు
- పరారీలో పట్నం అనుచరుడు సురేశ్
- ఘటనపై ఆరా తీసిన మంత్రి శ్రీధర్ బాబు
- రంగంలోకి బిగి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

హైదరాబాద్,నవంబర్ 12 (నమస్తే ఉదయం): ఫార్మా భూసేకరణ సందర్భంగా వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, పలువురు అధికరాఉలపై దాడి బిఆర్ఎస్ కుట్రగా బయటపడుతోంది. దాడిలో పల్గొన్న వారంతా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనక బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు బోగమోని సురేష్ హస్తం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఉద్దేశ్యపూర్వకంగా అధికారులు, కలెక్టర్‌ను పక్కకు తీసుకెళ్లిన బోగమోని సురేష్.. గ్రామస్థులను ఉసిగొల్పి దాడికి పాల్పడినట్లు పోలీసులు కనుగొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బోగమోని సురేష్ దాడి జరగడానికి ముందు నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కనుగొన్నారు. అదే సమయంలో నరేందర్ రెడ్డి.. సురేష్‌తో మాట్లాడుతూనే కేటీఆర్‌కు ఫోన్లు చేసినట్లు తేల్చారు. బోగమోని సురేష్‌పై రేప్ సహా పలు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.సోమవారం అర్ధరాత్రి 28 మంది గ్రామస్థులను అదుపులోకి తీసుకుని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లగచర్లలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. లగచర్ల ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి సమీక్షించాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఏడీజీ మహేష్ భగవత్ సమీక్షించారు. అనంతరం ప్రభుత్వానికి ఆయన సమగ్ర నివేదికను అందించనున్నారు. అందుకోసం మిగతా.. 2లో

ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో
ముగిసిన వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు
- తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్,నవంబర్ 12 (నమస్తే ఉదయం): పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. వాదనలు పూర్తి కావడంతో మంగళవారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మిగతా.. 2లో

బిఆర్ఎస్ కుట్రలను
సహించేది లేదు

- కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య
- అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం
- అధికారం పోవడంతో ఉన్మాద చర్యలకు ప్రేరేపణ
- మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరిక

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే ఉదయం): లగచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉందని మిగతా.. 2లో

రాష్ట్రంలో కొత్తగా
4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

- ప్రస్తుత అవసరాలకు సరిపడేలా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల భర్తీ
- కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ టీమ్
- మెడిసిన్ ఎక్కువ ధరకు అమ్ముతున్న హాస్పిటల్స్, మెడికల్ షాపులపై చర్యలు
- డీసీ ఏ అధికారులతో రివ్యూలో మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్,(నమస్తే ఉదయం): నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే వారిపై, వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి మిగతా.. 2లో

అరెస్టులతో లడాయిని ఆపలేరు

- రైతులను తీవ్రవాదులుగా చూస్తారా
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే ఉదయం): అరెస్టులతో లగచర్ల లడాయిని ఆపలేరని, బెదిరింపులతో రైతులను భయపెట్టలేరని భారాసకార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో సోమవారం చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో జరిగిన అరెస్టులపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. అర్ధరాత్రి 300 మంది పోలీసులను పంపి రైతులను అరెస్ట్ చేస్తారా..? అని ప్రశ్నించారు. రైతులను తీవ్రవాదులు అనుకుంటున్నారా? ఇదేనా ప్రజాస్వామ్య పాలన.. రైతు సంక్షేమ పాలన? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు అమానుషమని ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. లగచర్ల వాసులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 300 మంది పోలీసులు గ్రామానికి చేరుకొని అరెస్టు చేయడం దారుణమన్నారు.

కులగణనలో
75 ప్రశ్నలు అవసరమా

- ఇంత సంక్లిష్టంగా ప్రశ్నలు దేనికి
- యాప్ రూపొందిస్తే..సులువయ్యేది కదా
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్,నవంబర్ 12 (నమస్తే ఉదయం): తెలంగాణలో కులగణన వివాదం కాకుండా సులభతరం చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. కానీ దీనికి 75 ప్రశ్నలు అవసరమా? అని ప్రశ్నించారు. యాప్ రూపొందిస్తే ఎవరి ఫామ్ వాళ్లే పూర్తి చేస్తారన్నారు. వ్యక్తిగత ఆస్తులు, అప్పులు, బ్యాంకు లావాదేవీలు ప్రభుత్వానికి ఎందుకన్నారు. మిగతా.. 2లో

లగచర్ల దాడిపై సమగ్ర దర్యాప్తు చేయండి

- దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి
- అధికారులపై దాడి చేస్తే నోరుమెదపని వారు.. అరెస్టులు చేస్తే ఎలా ఖండిస్తారు?
- డీజీపీని కోరిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ

హైదరాబాద్,నవంబర్ 12 (నమస్తే ఉదయం): అధికారులపై భౌతికంగా దాడి చేసి గాయపర్చినప్పుడు నోరు మెదపని వారు.. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేస్తే ఖండించడం ఎంత వరకు సరైనదని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ఉద్యోగులపై దాడులు చేస్తే సరైన పద్ధతి కాదన్నారు. వికారాబాద్ జిల్లాలో అధికారులు, ఉద్యోగులపై సోమవారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టుగా తెలిపారు.

తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం రాష్ట్ర డీజీపీ జితేందర్‌ను కలిసి వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో అధికారులపై జరిగిన దాడిపై సమగ్ర దర్యాప్తు జరిపించి దాడికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందచేశారు.

రాహుల్ .. ముంబై ప్రెస్‌క్లబ్‌లో
చర్చకు సిద్ధమా?

- తెలంగాణ హామీల అమలుపై నిజాలు చెప్పే ధైర్యం ఉందా?
- మహారాష్ట్ర ప్రజలు రేవంత్ తప్పుడు ప్రచారం నమ్మరు
- మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఎన్నికల ప్రచారం సందర్భంగా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి సవాల్

ముంబై,నవంబర్ 12 (నమస్తే ఉదయం): తెలంగాణలో ఏడాదిగా ప్రభుత్వం నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలతో నిత్యం ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వాన్ని నడుపుతోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వచ్చి అబద్ధాలను ఇక్కడి ప్రజలకు చెప్పారు. ఆరు గ్యారెంటీలు, 420 సబ్ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఆతర్వాత ఎలా మోసం చేస్తోందో.. మిగతా.. 2లో

పాలకుడే పాపం చేస్తే..
రాష్ట్రానికి అరిష్టం

- రేవంత్ చేసిన పాపం ప్రజలకు శాపం కావద్దని రాజన్నను మొక్కుకున్నా
- 2 లక్షలకు పైన ఉన్న వాళ్ళు ఎందుకు డబ్బులు కట్టాలి?
- చెంపలు వేసుకొని రుణమాఫీ చెయ్యి
- తెలంగాణ నెంబర్ 1 స్థానం కోల్పోయింది
- వేములవాడ రాజన్న దర్శనం అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాజీ మంత్రి హరీష్ రావు

వేములవాడ,నవంబర్ 12 (నమస్తే ఉదయం): ఎంతో భక్తితో ప్రజలు రాజరాజేశ్వర స్వామిని కొలుస్తారు. కోరిన మొక్కులు చెల్లిస్తారు. పంద్రాగస్టు వరకు రుణమాఫీ చేస్తా అని సీఎం రేవంత్ రెడ్డి రాజన్న మీద ఒట్టు వేసి మాట తప్పాడు. పాలకుడే పాపం చేస్తే రాష్ట్రానికి అరిష్టమవుతుంది, ప్రజలకు శాపం అవుతుంది. రేవంత్ రెడ్డి చేసిన పాపం రాష్ట్ర ప్రజలకు శాపం కావద్దని వేములాడ రాజన్నను మొక్కుకున్నా. జ్ఞానోదయం చేయాలని వేడుకున్నా.

ఇప్పటికే రాష్ట్రంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. పంటలకు మద్దతు ధర రాక, అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్నారు. మద్దతు ధర రాక దళారులకు పంట అమ్ముతున్నారు. పౌర సరఫరాల మంత్రిగా గంగుల కమలాకర్ ఉన్నప్పుడు, బిఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసింది.వడ్లకు బోనస్ ఇచ్చాం అని మహారాష్ట్ర ఎన్నికలలో ప్రచారం చేస్తున్నారు.

రైతు బంధు ఎగ్గొట్టిండు, యాసంగి పంటకు అయినా ఇచ్చేలా చూడు అని దేవుణ్ణి కోరుకున్నా. దేవుళ్ల మీద ఓట్లు పెట్టిన మాట తప్పింది రేవంత్ రెడ్డి. భయం లేదు భక్తి లేదు అన్న అనుమానం వస్తున్నది. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అన్నారు మాట తప్పారు. 2 లక్షలకు పైన ఉన్న వాళ్ళు ఎందుకు డబ్బులు కట్టాలి? కడితేనే రుణమాఫీ చేస్తం అన్న నిబంధన ఏమిటి? నువ్వు చేసే తప్పుకు రైతులు ఎందుకు శిక్ష వేశావు. రుణమాఫీ పాక్షికంగా చేసావు. 31 రకాల మిగతా.. 2లో

అది రేవంత్ రెడ్డిపై
జరిగిన దాడి

- మేధావులు కొడంగల్‌కు వెళ్లి రావాలి
- ప్రభుత్వం కేసులు ఎందుకు పెడుతోంది?
- కేసీఆర్‌ను చూసి రేవంత్ రెడ్డికి ఎందుకు భయం?
- వాల్మీకి స్కామ్‌లో ఎందుకు బీజేపీ విచారణ చేయడం లేదు?
- అవినీతిపై బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు?
- మంత్రిపై జరిగిన ఈడీ రైడ్స్‌ను ఎందుకు బయటపెట్టలేదు?
- రైతులను దళారీలకు,మిల్లర్లకు వదిలేశారు.. దీని వెనుక వందల కోట్ల అవినీతి
- నల్గొండ జిల్లా మంత్రి వందల కోట్లు వసూలు చేశారు
- మాజీమంత్రి, ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 12 (నమస్తే ఉదయం): కొడంగల్‌లో అధికారులపై జరిగిన దాడి రేవంత్ రెడ్డిపై జరిగిన దాడి. రేవంత్ రెడ్డి స్వంత నియోజక వర్గంలో ప్రజల తిరుగుబాటు మొదలయింది. కలెక్టర్ మాపైన దాడి జరగలేదని చెప్పారు. ప్రభుత్వం కేసులు ఎందుకు పెడుతోంది? రాష్ట్రంలో మేధావులు కొడంగల్‌కు వెళ్లి రావాలి. కొడంగల్ నియోజక మిగతా.. 2లో

అది రేవంత్ రెడ్డిపై జరిగిన దాడి

(మొదటి పేజీ తరువాయి)

వర్గంలో అధికారులను అడ్డుకోవాలని బిఆర్ఎస్ పిలుపు ఇవ్వలేదు. కొడంగల్ ఘటన వెనుక బిఆర్ఎస్ కుట్ర ఉందని కాంగ్రెస్ అనడంలో ఆశ్చర్యం లేదు. కొడంగల్‌లో ఏం జరిగిందో మేధావులు, ఆచార్యులు, పౌర హక్కుల నేతలను పంపాలి.

పత్తి,వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులతో ప్రభుత్వం ఆడుకుంటోంది. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నట్లు డ్రామాలు ఆడుతున్నారు. పథకం ప్రకారం రైతులను దళారీలకు,మిల్లర్లకు వదిలేశారు. దీని వెనుక వందల కోట్ల అవినీతి జరిగింది.

ప్రభుత్వంలో మంత్రులు దళారులతో, మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ పండిన ప్రతి గింజను కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. నల్గొండ జిల్లా మంత్రి రైతుల వద్ద ధాన్యం కొనకుండా అధికారులను బెదిరించారు. నల్గొండ జిల్లా మంత్రి దళారులతో కుమ్మక్కు అయ్యి వందల కోట్లు వసూలు చేశారు. 2014కు ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి. రైతులు ఎందుకు దోపిడీకి గురి అవుతున్నారో సీఎం, వ్యవసాయ శాఖా మంత్రి సమాధానం చెప్పాలి. ఇప్పటి వరకు ఒక్క గింజ సన్న వడ్లు ప్రభుత్వం కొనలేదు. సమాధానం చెప్పడానికి అధికారులు భయపడుతున్నారు.

రేవంత్ రెడ్డి దిగజారి మాట్లాడుతున్నారు. సమస్యలు పక్కదారి పట్టడానికి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారు. మర్చిపోయారు అంటున్న కేసీఆర్ ను చూసి రేవంత్ రెడ్డికి ఎందుకు భయం? కేసీఆర్ రాహుల్ గాంధీని ఏమన్నాడు? కేసీఆర్ ను చూస్తే వణుకు ఎందుకు? కేసీఆర్‌ను నోటికి వచ్చినట్లు బూతులు తిట్టి రేవంత్ రెడ్డి టైం పాస్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని వాడుకుని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. నిజమైన కాంగ్రెస్కార్యకర్తలు రేవంత్ రెడ్డిని చూసి భయపడుతున్నారు. చెడ్డ పేరు తెచ్చుకుని చరిత్రలో నిలిచిపోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

ఎంత వరి,పత్తి కొన్నారో వ్యవసాయ శాఖామంత్రి సివిల్ సప్లైస్ శాఖా మంత్రి సమాధానం చెప్పాలి. ఢిల్లీకి 25 సార్లు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లి వెళ్లి ఎవరి కాళ్ళు మొక్కారో ప్రజలకు తెలుసు. ఉదయం రాహుల్ గాంధీ,కె.సి.వేణుగోపాల్.. రారాత్రి మోడీ,అమిత్ షా కాళ్ళ రేవంత్ రెడ్డి పట్టుకుంటున్నారు. కేటీఆర్ చెప్పి ఢిల్లీకి వెళ్లారు. కేటీఆర్ ఎక్కడ వున్నారు. ఎవరిని కలిశారు నీ ఇంటిలిజెన్స్ ఉంది కదా? కేటీఆర్ ఢిల్లికి వెళ్ళింది కాంగ్రెస్, బీజేపీ పార్టీల బండారం బయట పెట్టడానికి. రేవంత్ రెడ్డి ఢిల్లి వెళ్ళడానికి 300 కోట్లు ఖర్చు పెట్టారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారానికి తెలంగాణ నుండి 300 కోట్లు పంపారు. ఎప్పుడు బయటకు రావాలో కేసీఆర్ కు తెలియదా? రేవంత్ రెడ్డికి సీనియర్లు చెప్పే పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఖతం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు భాదపడుతున్నారు. ఎవి డెన్స్ కోసం బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దానికి మాజీ ఎమ్మెల్యేలు సమాధానం ఇస్తారు. మహారాష్ట్రలో ఎవరు గెలిస్తే మాకు ఏంటి? ఓడితే మాకు ఏంటి కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని అంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై బండి సంజయ్,కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? వాల్మీకి స్కామ్ లో ఎందుకు బీజేపీ విచారణ చేయడం లేదు? రాష్ట్ర మంత్రిపై జరిగిన ఈడీ రైడ్స్ ను ఎందుకు బయటపెట్టలేదు? కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేవంత్ రెడ్డి వీపు పగలగొట్టడం ఖాయం.

ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్?పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్?పై తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో న్యాయస్థానం ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

బిఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌతికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్ధతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

కులగణనలో 75 ప్రశ్నలు అవసరమా

(మొదటి పేజీ తరువాయి)

అయితే గణన ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడినవారిని ప్రోత్సహించవచ్చని.. సూచించారు. వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అధికారులపై గ్రామస్థులు ఆవేదనతో దాడి చేశారని.. తమ భూములు పోతాయనే ఆవేదనతోనే వారు అధికారులను అడ్డుకున్నారన్నారు. ఇకపోతే రాజకీయాల్లో దుష్ట సంస్కృతిని ప్రధాని మోదీ తీసుకొచ్చారని నారాయణ విమర్శించారు. జమిలి ఎన్నికలపై ఉన్న దృష్టి దేశ సమస్యలపై లేదని అన్నారు. ధరలు, నిరుద్యోగంపై ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు.

రాహుల్.. ముంబై ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమా?

మొదటి పేజీ తరువాయి..

మహారాష్ట్ర ప్రజలకు వివరించేందుకు.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మీ ముందుకు వచ్చాను. ఇచ్చిన హామీల్లో 99% ఇంకా మొదలే కాలేదు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాలకు వెన్నుపోటు పొడిచారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ జోడీ.. తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో.. అదే తరహాలో మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలని చూస్తున్నారు.

తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు.. కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయి. RR tax పేరుతో ప్రజల నడ్డీ విరుస్తున్నాయి.తెలంగాణలో పూర్తిగా అధికార దుర్వినియోగం జరుగుతోంది. తెలంగాణలో గెలిచిన తర్వాత దేశంలో ఏ ఎన్నికలు జరిగినా.. తెలంగాణ సర్కారు ఏటీఎం ద్వారా.. డబ్బులు తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చుపెడుతున్నారు.

రాహుల్, సోనియా, ప్రియాంక, రేవంత్ రెడ్డి.. ఊరూరా తిరిగి ఆరు గ్యారంటీల పేరుతో ధంకాబజాయించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు. రైతులెవరూ అప్పులు కట్టొద్దని వారిని రెచ్చగొట్టారు. మేనిఫెస్టోలో మహిళల కోసం మహాలక్ష్మి పథకాన్ని తెచ్చి నెలకు రూ.2,500 రూపాయలు ఇస్తామన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క మహిళకు కూడా ఈ పథకం లబ్ధి అందలేదు.

రైతులకు రైతు భరోసా పేరుతో రూ.15వేల ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పారు. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న ఆర్థిక సాయంకూడా ఏ ఒక్కరికీ చేరలేదు.వివిధ పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని అధికారంలోకి వచ్చాక చేతులెత్తేశారు.

బోనస్ ఇవ్వకపోగా కేంద్రప్రభుత్వం ఇస్తున్న కనీస మద్దతు ధరను కూడా ఇవ్వకుండా దళారులతో లూటీ చేయిస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఒక్క ఇంటికి కూడా శంకుస్థాపన చేయలేదు. కానీ హైదరాబాద్ లో మాత్రం, మూసీ సుందరీకరణ పేరుతో, దశాబ్దాలుగా ఉన్నవారిని ఇండ్లనుంచి బయటకు గెంటేసి, ఆ ఇళ్లు కూల్చేస్తున్నారు.

స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకునేందుకు డబ్బులిస్తామన్నారు. ఇంతవరకు ఇవ్వలేదు.యువతకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామన్నారు. ఒక్కరికంటే ఒక్కరికి కూడా ఈ పథకం లబ్ధి అందలేదు. మేనిఫెస్టోలో మొదటి పేజీలోని పథకాలే అమలుచేయలేని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు రావడం విడ్డూరం, హాస్యాస్పదం.

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే.. మహిళలు, వికలాంగులు, గీత కార్మికులు, కార్మికులు, డయాలసిస్ పేషెంట్లకు రూ.4వేల పింఛను ఇస్తామని చెప్పారు. కానీ.. గతంలో ఇచ్చే పింఛను కూడా ఇవ్వడంలేదు.

పేపర్లలో భారీగా ప్రకటనలు ఇవ్వడమే తప్ప వాటిని అమలుచేసే శక్తి కాంగ్రెస్ నేతలకు లేదు.

గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ కూడా ఇస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినా.. ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు.తెలంగాణ ప్రజలను మోసం చేశారు.ఇప్పుడు మహారాష్ట్ర ప్రజలను కూడా మోసం చేసేందుకు.. మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని భావిస్తే, రాహుల్ గాంధీకి సవాల్ చేస్తున్నా.. ముంబై ప్రెస్ క్లబ్ లో చర్చకు సిద్ధమా? మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ అబద్ధాలను విశ్వసించరు.విద్యుదుత్పత్తి, విద్యుత్ పంపిణీ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 81,500 కోట్ల బకాయిలు ఇవ్వాల్సి ఉంది.

కాంగ్రెస్ పార్టీకి బాధ్యత లేదు.దాదాపు రూ.8లక్షల అప్పులున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా తీసింది. పదేళ్లపాటు బీఆర్ఎస్ లూటీ చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లూటీ చేస్తోంది. మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మొద్దని కోరుతున్నాను.

రాష్ట్రంలో కొత్తగా4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

(మొదటి పేజీ తరువాయి)

దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని సూచించారు.

ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికా రులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలఎ్‌మెంట్ కార్పొరేషన్ (TGMSIDC) అధికారులతో వెంగళరావు నగర్‌లోని డీసీఏ ఆఫీసులో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబం ధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్, etc.) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు.

రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు.2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు.

హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాల న్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకో వాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచిం చారు. ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్ని డీసీఏ(డ్రగ్ కంట్రోల్ అథారిటీ) అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్‌గా మెడిసిన్ సాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు.

మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించకపోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు. సమా వేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ విబి.కమలా సన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ డైరెక్షన్‌లో
లగచర్ల ఫార్మా ఘటన

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే మహేశ్ ఎం భగవత్ వికారాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అయితే ఈ దాడి ఘటనలో ఏడీజీ నివేదికే అత్యంత కీలకం కానుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టే అవకాశాలున్నాయని తెలుస్తుంది. అలాగే దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్లు సమాచారం. అందులోభాగంగా

మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐజీ సమాశమయ్యారు. సోమవారం దాడి ఘటనపై వారి నుంచి మంత్రి శ్రీధర్ బాబు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటనలో.. బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ దాడి కేసులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లగచర్ల దాడిలో ప్రధాన నిందితులు సురేష్‌పై నమోదు అయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం.. లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. తొలుత ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని ప్రభుత్వం భావించింది. దీనికి ఆయా గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ క్రమంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. అందులోభాగంగా కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం సోమవారం.. దుద్యాలలో అధికారులు గ్రామ సభ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమం కోసం ఉదయమే.. జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తోపాటు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు దుద్యాలకు వచ్చారు. కానీ గంట సేపే వేచి చూసినా.. ఆయా గ్రామస్తులు ఎవరు ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇంతలో జిల్లా కలెక్టర్ వద్దకు స్థానిక బీఆర్ఎస్ నేత సురేశ్ వచ్చారు. రైతలంతా లగచర్లలో మీ కోసం వేచి చూస్తున్నారని చెప్పారు. దీంతో జిల్లా కలెక్టర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న లగచర్లకు వెళ్లారు. స్థానిక రామాలయం వద్ద రైతులతో జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతున్నారు. అదే సమయంలో దాదాపు 20 నుంచి 30 మంది జిల్లా కలెక్టర్ వైపు దూసుకు వచ్చారు. ఈ విషయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. దీంతో ప్రతీక్ జైన్‌ను.. ఆయన కారు వద్దకు తీసుకు వెళ్లారు. ఇక అదే సమయంలో ఇతర ఉన్నతాధికారులపై దాడి చేసేందుకు వారు ముందుకు కదిలారు. వారిని సైతం జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఇంతలో వ్యక్తిగత సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్‌ను కారులో ఎక్కించారు. అదే సమయంలో ఆ కారుపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే అడిషనల్ జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్‌తోపాటు స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డిపై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో వారు తీవ్రంగా గాయపడ్డారు. వారు దాడి నుంచి తప్పించు కోనేందుకు పంట చేలోకి పారిపోయారు. ఇంతలో సమాచారం అందడంతో.. లగచర్లకు పోలీసులు వచ్చారు. దీంతో ఈ ఇద్దరు ఉన్నతాధికారులను పోలీసులు రక్షించారు. మరోవైపు జిల్లా ఉన్నతాధికారులపై దాడి ఘటన నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగులు నిరసన బాట చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

పాలకుడే పాపం చేస్తే
రాష్ట్రానికి అరిష్టం

(మొదటి పేజీ తరువాయి)

కారణాలు చెప్పి సగానికి పైగా రుణమాఫీ జరగలేదు. తక్షణమే రుణమాఫీ చేసి దేవుడు దగ్గర వేడుకో. చెంపలు వేసుకొని రుణమాఫీ చెయ్యి. కేసీఆర్ మీద మాట్లాడే నైతికత ఉండదు. కేసీఆర్ లేకుంటే ఉద్యమం లేదు, రాష్ట్రం లేదు, నువ్వు సీఎం అయ్యే వాడివి కాదు. కేసీఆర్ అన్న మాటలో తప్పు ఏం ఉంది? మీ పాలనలో ఏం పొందారు తెలంగాణ ప్రజలు? ఏం కోల్పోయారు చెప్పడానికి నేను సిద్ధం. పొందారో చెప్పడానికి నువ్వు సిద్ధమా? అప్పులు, రైతుల సమస్యలు, ఆసుపత్రులు, తాగు నీరు, సాగు నీరు, కరెంట్, విద్య, వైద్యం.. ఇలా అన్ని అంశాల్లో చర్చ చేసేందుకు నేను సిద్ధం. 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారు. కోవిడ్ ఉన్న సమయంలోనూ కేసీఆర్ రైతు బంధు ఇచ్చారు. పోలీసులె తమ పోలీసులు కొట్టేలా చేసావు. నేతన్నలు ఆత్మహత్యల పాలు చేస్తున్నావు. అశోక్ నగర్ లో నిరుద్యోగ యువత ను వీపులు పగిలేలా కొట్టినవు. దళిత బంధు కోల్పోయారు. గొర్రెలు కోల్పోయారు. చేప పిల్లలు కోల్పోయారు. దళిత బంధు కోల్పోయారు. రైతుబంధు కోల్పోయారు. ఉద్యోగాలు కోల్పోయారు. ప్రభుత్వ ఉద్యోగులు డీఏ కోల్పోయారు. శాంతిభద్రతలు కోల్పోయారు. జర్నలిస్టులు ప్రశ్నించే హక్కు కోల్పోయారు. తెలంగాణ ప్రజలు ప్రశాంతతను కోల్పోయారు. మొత్తంగా తెలంగాణ నెంబర్ 1 స్థానం కోల్పోయింది.

కేసీఆర్ పాలనలో తెలంగాణ నెంబర్ 1 ఉంటే రేవంత్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చారు. ఇప్పటికైనా పగా, ప్రతీకారం మాను. సీనియర్లను పరిగణనలోకి తీసుకో. తెలంగాణ కోసం పోరాడింది పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ. కెసిఆర్ వందేళ్ళ అభివృద్ధి చేస్తే, రేవంత్ ఏడాది కాకముందే వందేళ్ల వెనుకకు రాష్ట్రాన్ని తీసుకు పోయే ప్రయత్నం చేస్తున్నాడు. రాష్ట్రం మీద పరిపాలన మీద దృష్టి పెట్టు. రైతు బంధు ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాల్సి డిమాండ్ చేస్తున్నాం.

లగచర్ల ఘటనకు
సిఎం రేవంత్‌దే బాధ్యత

అనుచరుడు సురేశ్‌కు భూమి ఉంది కనుకనే పోరాడుతున్నాడు

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి

వికారాబాద్,(నమస్తే ఉదయం): వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై, రెవెన్యూ అధికారులపై లగచర్లలో జరిగిన దాడి ఘటనపై కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి స్పందించారు. లగచర్లలో అధికారులపై దాడిని ఖండిస్తున్నామని, దాడికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని నరేందర్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి తప

డైరీ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డిని కలిసిన నాయకులు

శంషాబాద్,నవంబర్ 12(నమస్తే ఉదయం): డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గుత్త అమిత్ రెడ్డిని శంషాబాద్ మున్సిపాలిటీ కోత్వాల్ గుడ గ్రామానికి చెందిన నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. గుంటి ప్రవీణ్ కుమార్, పాత్రికేయులు మన్నే మధు కిరణ్, మహమ్మద్ నజీరుద్దీన్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ నజురుద్దీన్ రాష్ట్ర ప్రభుత్వం గుత్త అమిత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్‌గా నియమించడం చాలా సంతోషమని అన్నారు. గుంటి ప్రవీణ్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం యువకులను గుర్తించి వారికి పదవులను కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీలో మహిళా సంఘాలు చేరిక

- ఆహ్వానించినా దేవరకద్ర ఎమ్మేల్యే జి.మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత

కొత్తకోట, నవంబర్ 12(నమస్తే ఉదయం): కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మంగళవారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన సుమిత్ర,అనిత, గొల్ల చెన్నమ్మ, వెంకటమ్మ,నారమ్మ,శ్యామలమ్మ,లింగమ్మ, నాగేంద్రమ్మ వీరితో పాటు 208మంది మహిళా సంఘాలకు చెందిన మహిళలలు దేవరకద్ర ఎమ్మేల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం కొలువుతీరిందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలలో మహిళల కే పెద్దపీట వేస్తున్నారని 100 రోజుల పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్ పథకలు అమలు చేసిందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రతి మహిళ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇచ్చేందుకు సిద్ధమైందని. మహిళా సంఘాలకు ఇప్పటికే రుణాలు మంజూరు చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి బలం, బలగం, సైన్యం, మహిళలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మండల అధ్యక్షుడు బీచుపల్లియాదవ్, పట్టణ అధ్యక్షులు పోతులపల్లి శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, సలీం ఖాన్, జేయం.మిషేక్, రాములు యాదవ్, బాల్ రెడ్డి, ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే కోసం రెండు రోజుల సెలవు ప్రకటించాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

రాజేంద్రనగర్, నవంబరు12(నమస్తే ఉదయం): సమగ్ర కుల గణన సర్వేలో ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం రెండు రోజుల సెలవు దినాలను ప్రకటించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ లోని తమ నివాసానికి

సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకుంటున్న వేముల రామకృష్ణ కుటుంబ సభ్యులు

మంగళవారం వచ్చిన ఎన్యుమరేటర్ల కు వేముల రామక్రిష్ణ కుటుంబ సభ్యుల వివరాలను తెలియ జేశారు. అనంతరం ఆయన ఎన్యుమరేటర్లతో కలసి కొన్ని ఇళ్లకు వెళ్లగా ఒక ఇంటికి తాళం ఉందని, మరో ఇంటి వారు ఉద్యోగానికి వెళ్లారని గుర్తు చేశారు. కొందరు ఇది సాదారణ సర్వే అని వివరాలు వెల్లడించడానికి ఇష్టపడటం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే, కులగణన సర్వే విషయంపై ప్రజలకు పూర్తి స్థాయి లో అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండ రెండు రోజులు సెలవు దినాలుగా ప్రకటించి ప్రతి ఒక్కరి వివరాలను సేకరించాలన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలు ప్రతి రోజు పనులకు వెళతారని గుర్తు చేశారు. సెలవు దొరికే ఒక్క ఆదివారం నాడు నిత్యావసర వస్తువులను కొనుగోలు చేయడానికి, తమ వారిని గ్రామాలకు వెళ్లి కలవడానికి చేస్తుంటారన్నారు. అందుకే ప్రభుత్వం ఆలోచించి రెండు రోజులు సెలవు ఇచ్చి పకడ్బందింగా సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాలని వేముల రామకృష్ణ కోరారు.

అదుపుతప్పి లారీ బోల్తా

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(నమస్తే ఉదయం): ప్రమాదవశాత్తు లారీ బోల్తాపడిన ఘటన మంగళవారం కేటిదొడ్డి మండలం కుచినెర్ల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చింతలకుంట నుండి రాయచూరుకు వడ్ల లోడుతో వెళ్తున్న లారీ కుచినెర్ల గ్రామంలో మలుపు వద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. గ్రామంలో డ్రైనేజీ నిర్మించి ఒక కల్వర్టు కట్టాలని, అంతేకాకుండా రోడ్డు వెడల్పు చేయాలని గ్రామస్తులు అధికారులకు విన్నపించారు.

దేశంలో సుస్థిర, లాభదాయకమైన వ్యవసాయం జరగాలి : డాక్టర్ మండవ ప్రభాకర్ రావు

రాజేంద్రనగర్, నవంబర్12(నమస్తే ఉదయం): వ్యవసాయ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, ప్రజలకు ఉన్న అవసరాలకు తగ్గట్లు స్టార్టప్‌లపై దృష్టిపెట్టి అధిక లాభాలను పొందుకోవచ్చని నూజీవీడు సీడ్స్ లిమిటెడ్ ఎండీ డాక్టర్ ఎం.ప్రభాకర్రావు అన్నారు. భారత దేశంలో సుస్థిర వ్యవ సాయం- స్టార్టప్లను నియమించడం అనే అంశంపై మంగళ వారం రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్(నార్మ్)లో జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో 200ల స్టార్టప్లు, ఫార్మర్స్ ప్రొడ్యుసర్స్ ఆర్గనైజేషన్స్, రైతులు, వ్యవసాయ నిపుణ లు, ప్రభుత్వ అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎం.ప్రభాకర్రావు మాట్లాడుతూ, స్టార్టప్లకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. స్టార్టప్లు ఏర్పాటు చేసే విషయంలో విద్యావంతుడైన రైతులతో పాటు సామాన్య రైతులకు కూడా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. నూతన రకాలైన అధిక ఉత్పత్తులను ఇచ్చే విత్తనాలను అభివృద్ధి చేయడంపై కూడా శిక్షణ ఇవ్వాలన్నారు. రైతులు పండించిన పంటలను ఎగుమతి చేయ డానికి కావాల్సిన మార్గాలపై దృష్టి సారించాలన్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తులను నిల్వ ఉంచడానికి కోల్డ్ స్టోరేజీలు అవసరం అన్నారు. మిల్లెట్ల వినియోగాన్ని ప్రోత్సహించే స్టార్టప్లు రావాలన్నారు. వాతాశరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతాంగం నష్టపోకుండ వంటలను పండించే పరిజ్ఞానాన్ని తీసుకురావాలన్నారు.

వ్యవసాయ పంటలలో సంబవించే నష్టాలను అరికట్టడానికి పరిశోధనలు జరుగాలన్నారు. వ్యవసాయ రంగంలో కీలకం విత్తనం అని, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిపై దృష్టి సారించాల

సుస్థిర వ్యవసాయంపై జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న నూజివీడు సీడ్స్ ఎండి డాక్టర్ మండవ ప్రభాకర్ రావు

న్నారు. ఉద్యానవన విత్తన కేం ద్రాలను ప్రోత్సహించాలన్నారు. వినియోగదారుల అవసరాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా స్టార్టర్లు రూపొందించాలన్నారు. అందుకోసం కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఆహార భద్రత, సుస్థిరతను తీసుకు రావడానికి నూతన ఆవిష్కరణలను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను ప్రోత్సాహించా లన్నారు. దిగుబడులను పెంచే విదంగా చూడాలన్నారు. వ్యవసాయాన్ని వ్యాపారంగా మలవడానికి ఆహార ఉత్పత్తులకు విలువ జోడింపు చేయాలన్నారు.

అందుకోసం ప్రాసెసింగ్ విధానాలపై దృష్టి నిలపాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సెంథిల్ వినాయగం, డాక్టర్ ఎన్ విజయ్ అవినాశ లింగంతో పాటు వివిధ యూనివర్శిటీల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్, నవంబర్ 12(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ శాస్త్రి పురం డివిజన్ పరిధిలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం రాఘవేంద్ర కాలనీలో నిర్వహించడం జరిగింది. సమావేశానికి రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరు కావడం జరిగింది.

ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి కార్మికులను పర్మినెంట్ చేసే అంతవరకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు నాడు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి బస్తీలు రోజు రోజుకు పెరుగుతున్నాయి కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా

పెంచాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి ఇంట్లో వారికి ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలన్నారు. కార్మికులకు సంవత్సరానికి ఒక కిట్టు ఇస్తున్నారు. అవి దేనికి సరిపోవటం లేదు ఆరు నెలలకు ఒకసారి కిట్టు ఇవ్వాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే డిసెంబర్ నెలలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్: జ్ఞానేశ్వర్ , శ్రీకాంత్ , అరుణ్ , వెంకటేష్ , విక్రమ్ , కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శాస్త్రీపురం డివిజన్ నూతన కౌన్సిల్ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు: రంజిత్, కార్యనిర్వక అధ్యక్షులు: వేణు, ఉపాధ్యక్షులు: అనిత , రూబేల్ , లక్ష్మమ్మ, ప్రధాన కార్యదర్శి: సి.శ్రీకాంత్ , సహకార కార్యదర్శులు: శంకరయ్య , నరేష్ , శకుంతల, కోశాధికారి: సునీత , కౌన్సిల్ సభ్యులు: సత్యమ్మ , శంకరమ్మ , రాములమ్మ , సత్తయ్య , గిరి , బాలమణి , అనిత , బుచ్చయ్య , సుశీల, జే.అనిత, దానియల్, మరో 6 మందిని కో ఆప్షన్ సభ్యులు నూతన కౌన్సిల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో వారం సంత మార్పు

రాజేంద్ర నగర్, నవంబర్ 12(నమస్తే ఉదయం): శివరాం పల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీ(శివాజీ నగర్)లో వారం సంతను మార్చారు. కాలనీలో ప్రధాన రోడ్డు పై ఏర్పాటు చేసే కూరగాయల మార్కెట్ వల్ల స్థానిక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. అందుకోసం ప్రతి మంగళవారం ఏర్పాటు చేసే మార్కెట్ ను తొలగించారు. ఈ సమస్య పై రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ రవికుమార్ , అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాం రెడ్డి, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాజేందర్ పోలీసులకు స్థానిక ప్రజలు వినతి పత్రాలను అందజేశారు. మంగళవారం వారం సంత ఉండటం కాలనీల పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున మార్కెట్ ఏర్పాటు చేసే స్థలం వద్ద టెంట్ వేసుకొని కూర్చొని వ్యాపారస్తులకు నచ్చజేప్పారు. మార్కెట్ ఏర్పాటు చేయటం వల్ల సమస్య ను వివరించారు. మేము మార్కెట్ ఏర్పాటు చేస్తాం అంటూ, కొందరు వ్యాపారస్తులు కాలనీ వాసులతో వాగ్వాదానికి దిగడంతో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జీవన్ దాస్, సురేష్, ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డి. రమేష్, పి. వెంకటేష్, డి. ఆంజనేయులు, టి. నర్సింహా, అమర్ నాథ్, కాలనీ పెద్దలు కుమార్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, ఆనంద్, సంతోష్, మనోజ్, అశోక్ అత్తాపూర్ పోలీసులు వ్యాపారస్తులకు నచ్చజేప్పారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్య లను వారికి వివరించారు. మార్కెట్ ఏర్పాటు చేయటం వల్ల విపరీతమైన చెత్త, చెదారం కుప్పలు తెప్పలుగా పేరుకుపోతుంది. దీనివల్ల

దుర్వాసన, దోమల బెడదా వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఆరాధన స్కూల్ వద్ద చెత్త డంపింగ్ తో పాటు మార్కెట్ వల్ల విలువడే చెత్త తో మరింత సమస్య ఏర్పడుతుండటం తో కాలనీ వాసులు పెద్దలు ఐక్యతతో సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మొద్దు ధర్మపురి ముదిరాజ్

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొద్దు ధర్మపురి ముదిరాజ్

రాజేంద్రనగర్, నవంబర్ 12(నమస్తే ఉదయం): నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన మొద్దు ధర్మపురి ముదిరాజ్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ధర్మపురి ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి మల్లేష్ ముదిరాజ్, కుమ్మరి చంద్ర శేఖర్, బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, మొద్దు సాయిరాం ముదిరాజ్, మొద్దు రాకేష్ ముదిరాజ్, మాచర్ల కిషోర్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొద్దు ధర్మపురి ముదిరాజ్

క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

కనిమెట్ట దగ్గర బోలోరో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, నవంబర్ 12(నమస్తే ఉదయం): వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలం భూత్కూర్ గ్రామానికి చెందిన దాదాపు 40 మంది రోజువారి కూలీ పనిమీద బొలెరో వాహనంలో వెళ్తుండ ప్రమాదవశాత్తు మార్గ మధ్యలో కనిమెట్ట గ్రామం వద్ద అదుపుతప్పి బోల్తా పడి భూత్కూర్ గ్రామానికి చెందిన కూలీలు గాయపడ్డారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వనపర్తి జిల్లా ఆసుపత్రికి చేరుకొని ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. డాక్టర్లతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరినారు.

కొంతమందికి అత్యవసర చికిత్సకొరకు పాలమూరులోని ఎస్వీఎస్ తరలించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎస్వీఎస్ ఆసుపత్రి డాక్టర్లుతో ఫోన్‌లో మాట్లాడి గాయపడి చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

అనుమానస్పద స్థితిలో
నవ వధువు ఆత్మహత్య

రాజేంద్రనగర్, నవంబరు12(నమస్తే ఉదయం): అనుమానస్పద స్థితిలో పెళ్లైన ఏడు నెలలకే ఓ నవ వధువు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి గ్రిల్ కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంబాగ్‌లో మంగళవారం సాయం త్రం జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... కామారెడ్డి మద్నూర్ కు చెందిన సిద్ధేశ్వరీ(20)తో ఆదే ప్రాంతానికి చెంది ప్రస్తుతం రాంబాగ్‌లో స్థిరపడిన ప్రవీణ్‌కు ఏడు నెలల క్రితం ఏప్రిల్ నెలలో వివాహం జరిగింది. రాంబాగ్‌లో భర్త ప్రవీణ్‌తో పాటు అత్త, మామ, మరిదిలతో కలసి సిద్ధేశ్వరీ ఉంటుంది. అత్త, మామలు స్వగామానికి వెళ్లగా,మంగళవారం ఉదయం భర్త, మరిదిలు పనికి వెళ్లారు. సాయంత్రం 4.15 నిమిషాలకు సిద్ధేశ్వరీ భర్తతో ఫోన్లో మాట్లాడింది. ఆ తర్వాత భర్త ఫోన్ చేసినా తీయలేదు. ఇంతలో ఊరికి వెళ్లిన మామ శివరాజ్ విశ్వనాదప్ప తిరిగి ఇంటికి వచ్చి తలుపులు తట్టినా సిద్ధేశ్వరీ తలుపు తీయ లేదు. ఎంత పిలిచినా సిద్ధేశ్వరీ తలుపులు తీయకపోవడం. ఆ శబ్దం విని ఇంటి యజమాని క్రిందకు వచ్చి చూడగా సిద్ధేశ్వరీ ఇంటి పైకప్పుకున్న గ్రిలికు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించింది. విషయాన్ని భర్తకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. అనంతరం అత్తాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఇన్స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని సిద్ధేశ్వరీ వ వృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మూర్చూరీకి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సిద్ధేశ్వరీ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సిద్ధేశ్వరీ

యోగా టీచర్ మనిదీప్ కౌర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శిక్షకులు

రాజేంద్రనగర్, నవంబర్ 12(నమస్తే ఉదయం): యోగా టీచర్ మనిదీప్ కౌర్ జన్మదినం సందర్భంగా ఒక శిక్షకులు రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. యోగా టీచర్ శర్మాజి యోగ సెంటర్‌లో ప్రతీ రోజు ఉదయం 6 గం నుండి 7ల వరకు ఉచితంగా యోగ నేర్పిస్తున్న సోదరి మనిదీప్ కౌర్ జన్మదినం సందర్భంగా వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతీ రోజు ఉదయం ఒక గంట సేపు యోగ చేయటం వలన మన ఆరోగ్యం చాల బాగుంటుందన్నారు.ఆ రోగ్యమే మహాభాగ్యము ముఖ్యం గా స్త్రీ లకు ఎక్కువ ఆరోగ్య

యోగా టీచర్ మనిదీప్ కౌర్ జన్మదిన వేడుకలను శిక్షకులు

సమస్యలు ఉంటాయి అని అవి కేవలము యోగ వలన సాధ్యం అని తెలిపారు. ఇంట్లో ఉంటూ పని చేయడం వలన వారికి వ్యాయామం అవసరం ఆసనాలు. ప్రాణాయామం ద్వారా శరీరానికి మనసుకు ప్రశాంతత లభిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో వై శ్రీధర్. రాజశేఖర్ రెడ్డి. డాష్మత్ రెడ్డి. అశిష్. సాహు. నరేందర్ రెడ్డి.బాల్ రెడ్డి. అశోక్. పటేల్ . బల్జీత్ కౌర్ శివ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న హరీశ్‌రావు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 12(నమస్తే ఉదయం): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అర్చకులు హరీశ్ రావుకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా, మంగళవారం కోరుటల్లో ఉదయం 8 గంటలకు కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే రైతు పాదయాత్ర వెంకటాపూర్, మేడిపల్లి, తాటిపెల్లి, చల్‌గల్ మీదుగా జగిత్యాలకు చేరుకోనున్నది. చల్‌గల్ సమీపంలో హరీశ్ రావు పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి, అక్కడి నుంచి జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చి సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కలెక్టరేట్‌కు వెళ్లి వినతిపత్రం సమర్పించనున్నారు.

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(నమస్తే ఉదయం): వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇటిక్యాల మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రానున్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ స్వయంగా తేమ శాతాన్ని డిజిటల్ తేమ మీటర్ ద్వారా టెస్ట్ చేశారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ. 2320/- తొ పాటు రూ. 500 బోనస్ మొత్తం కలిపి రూ. 2,820/- ఇవ్వనున్న వివరాలు తెలిపే విధంగా చార్ట్‌ను రూపొందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లినర్, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, అడిషనల్ డిఆర్డివో నర్సింహులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

భరోసా సెంటర్ ద్వారా మహిళలకు రక్షణ : జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(నమస్తే ఉదయం): భరోసా సెంటర్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల పట్టణంలో నూతనంగా నిర్మించిన భరోసా సెంటర్ భవనానికి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భరోసా సెంటర్ల ద్వారా మహిళలకు పూర్తి సంరక్షణ కల్పించే విధంగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాలు, అఘాయిత్యాలు, ఫాక్సో కేసులను ఈ సెంటర్ ద్వారా బాధితులకు న్యాయం, ఆర్థిక సహకారం, సహకారం అందించి వారికి భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు ప్రతి ఒక్కరు భరోసా సెంటర్ ద్వారా లభించే సేవలు సదుపాయాలతో పాటు కేసు నమోదు ఇలాంటి విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ నిర్మాణానికి మెగా ఇన్ఫ్రా స్ట్రక్చర్ దాదాపు 2.10 కోట్ల రూపాయలు సొంత డబ్బులు వెచ్చించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. అంతకుముందు జిల్లా ఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు పిల్లలకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. గద్వాలలో 2002లో భరోసా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భరోసా కేంద్రంతో పాటు షీ టీమ్స్ పనిచేస్తుందని బాధిత మహిళలు బాలలకు ఒకే గొడుగు క్రింద పనిచేస్తాయని తెలిపారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు వైద్యం సైకాలజీ తదితర వాటిపై పనిచేస్తాయని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాలలో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫోక్సో కేసుల అనంతరం వారి విచారణ కోర్టులో న్యాయం జరిగే వరకు వారి బాగోగులు చూస్తారని తెలిపారు. భరోసా కేంద్రంతో పాటు ఐసిడిఎస్ సఖి ఎన్జీవో వారికి బాధ్యత ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 195 కేసులు నమోదు కాగా 158 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. 197 మంది బాధిత మహిళలకు రూ. 35 లక్షలు ఇప్పించినట్లు తెలిపారు. బాధిత మహిళలకు పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు. మెగా కంపెనీ అసోసియేట్ జనరల్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ, తెలంగాణలో ఇప్పటి వరకు తమ సంస్థ ద్వారా నాలుగు జిల్లాలలో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కొక్కటి రూ.2.10 కోట్లతో నిర్మించినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/శంషాబాద్/బండ్లగూడ, నవంబర్ 12(నమస్తే ఉదయం): శివరాం పల్లి లోని ప్రావిడెంట్ అపార్ట్మెంట్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చిట్టకొమ్మలను తొలగించడానికి సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ తెలిపారు. ఆదర్శనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆదర్శనగర్, మంజు భార్, ఆరంగర్ పిస్తా హౌస్, కింగ్స్ సరే న్య, లక్ష్మి నారాయణ విల్లాస్, మెట్రో కన్వెన్షన్, డ్రీమ్ వ్యాలీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు డ్రీమ్ వ్యాలీ, నైజర్ ఫంక్షన్ హాల్, ఆరంగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

రాజేంద్రనగర్‌లో...

ఉప్పరపల్లి ఇండోర్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో బుధవారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నాయుడు కాలనీ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

కిస్మత్ పూర్‌లో...

కిస్మత్పూర్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో బుధవారం వివిధ మరమ్మత్రా నిమిత్తం బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కిస్మత్పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివస్థాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వినాయక నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తి, శ్రీకృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లాస్, ఓ ఎన్ ఎక్స్ విల్లా స్, గృహస్పితి, గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్ ప్రాంతాలు, స్నేహిత హిల్స్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు బండ్లగూడ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన మైసమ్మ ప్రధాన రహదారి, కాళికానగర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1 నుండి 5 వరకు, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రి నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, షిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ హాల్, భారతీ నగర్ ప్రాంతాలలో సర ఫరాలో అంతరాయం ఉంటుందని కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ అసి స్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

హిమాయత్ సాగర్ సెక్షన్‌లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన నర్సిరెడ్డి కాలనీ, పద్మశ్రీ హిల్స్, భాగ్యనగర్ కాలనీ, రాజా నగర్, కేకే -3, రాధా నగర్ ఫేస్-1, హీరా కాలనీ, ఇంద్రా రెడ్డి కాలనీ ప్రాంతాలలో బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, కేకే నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బాలాజీ నగర్ కేకే వన్ కేకే టు, ఫీల్ గుడ్ స్ హోమ్స్, శ్రీనివాస కాలనీ కేకే ఫోర్, తిరుమల హిల్స్ గుట్ట, గంధం కూడా విలేజ్, విఘ్నేశ్వరాయ కాలనీ, చంద్రయ్య కాలనీ కిష్టారెడ్డి స్కూల్, డిస్కవరీ స్కూల్, గంధం గూడ గృహాలు వివిధ మరమ్మత్రా నిమిత్తం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

షాపూర్ సెక్షన్‌లో...

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని శంకరాపురం సబ్ స్టేషన్ లో వివిధ మరమ్మత్రా నిమిత్తం శంకరాపురం చర్లగూడ దండుపల్లి సుభాసన గ్రీన్ దొడ్డుపల్లి ఇందిరమ్మ కాలనీ భగీరథ కాలనీ ఓంకార్ కనకు ఫ్యాక్టరీ ఐఎంటి కాలేజ్ షాపూర్ తాండ మదనపల్లి కొత్త తండా విలేజ్ ప్రాంతాలలో వివిధ మరమత్రా నిమిత్తం బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట

పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తాం

ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 12(నమస్తే ఉదయం): రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 'అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పు తున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

యువత ఈ సవాల్ ను స్వీకరించాలి : కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు

హైదరాబాద్, నవంబర్ 12(నమస్తే ఉదయం): పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషిచేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఏక్ భారత్ శ్రేష్ఠ్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్యం అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు.

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733